రేగా కాంతారావు జన్మదిన వేడుకలు


మొక్కలు నాటుతున్న రేగా కాంతారావు

మణుగూరు టౌన్, ఏప్రిల్ 9: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు మణుగూరు లోని కార్యాలయంలో బుధ వారం నిర్వహించారు. రేగా కాంతారావుతో శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయ ఆవ రణలో మొక్కలు నాటారు. మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను రేగా కాంతారావు పంపిణీ చేశారు. అశ్వాపురం, దుమ్ముగూడెం, పినపాక, అశ్వారావుపేట, ఇల్లెందు, టేకు లపల్లి మండలాల్లోనూ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు.

రిజర్వ్ ఫారెస్టులో డీఎఫ్‌వో పర్యటన

రిజర్వ్ ఫారెస్ట్‌లో పర్యటిస్తున్న డీఎఫ్‌వో కృష్ణ గౌడ్

కరకగూడెం, ఏప్రిల్ 9: మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోగల రిజర్వ్ ఫారె స్టులో జిల్లా అటవీ అధికారి(డీఎ ఫ్‌వో) కృష్ణ గౌడ్ బుధవారం పర్యటించారు. అటవీ అధికారు లు-సిబ్బందితో కలిసి ప్లాంటేష న్లను, జంతువుల కోసం ఏర్పాటు చేసిన నీటి వసతులను పరిశీలించారు. ఆయన మాట్లా డారు. పోడు భూములు కొట్టకుండా పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్లాంటేషన్ల సంరక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. మణుగూరు ఎఫ్‌డీవో మొయినుద్దీన్, ఎఫ్ఎస్‌వో గోవింద్, బీట్ ఆఫీసర్లు రోజా, లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ క్వార్టర్ గడువు పొడిగించాలి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 9: సింగరేణి జనరల్ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో ఈపీ ఆపరేట ర్లకు అవకాశమిచ్చేందుకు గడువు తేదీని పొడిగించాలని టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకటేశ్వర్లు బుధవారం ఎస్‌వోటు జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. 144, 145, 146 బ్యాచ్ ట్రైనీ ఆపరేటర్లు కూడా దరఖాస్తు చేసు కునే అవకాశమిస్తూ గడువు తేదీ పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు బంగారి పవ న్‌కుమార్, మస్తాన్, ముఖేష్ కుమార్, పడ్డం శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండాపూర్ గని సందర్శించిన డైరెక్టర్

మణుగూరు టౌన్, ఏప్రిల్ 9: సింగరేణి మణుగూరు ఏరియా కొండాపురం గనిని డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. గనిలో కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియపై జీఎం దుర్గం రాంచందర్, సేఫ్టీ జీఎం తివారి తదితరులతో చర్చించారు. ఏజీఎం వెంకటేశ్వర్లు, పీవో వీరభద్రరావు, ఎస్వోటు జీఎం శ్యాంసుందర్, ఏరియా ఇంజినీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్ణశాల వద్ద గోదావరి వెలవెల

పర్ణశాల వద్ద అడుగంటిన గోదావరి

పర్ణశాల, ఏప్రిల్ 9: పర్ణశాల వద్ద గోదావరి నదిలో నీరు అడుగంటు న్నది. నది అడుగున ఉన్న బండలు బయటకు కనిపి స్తున్నాయి. గోదావరిలో నీరు ఇలా తగ్గిపోవడం ఇదే ప్రథమమని 60-80 సంవత్సరాల వృద్ధులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తు న్నారు. గోదావరి నదిపై అశ్వాపురం మండలంలో నిర్మించిన సీతారామా ఎత్తిపోతల పథకం ద్వారా భారీ స్థాయిలో నీటిని తరలించడంతోపాటు ఇసుక ర్యాంపులు కూడా ఈ పరిస్థితికి ప్రధాన కారణాలు కావచ్చని స్థానికులు భావిస్తున్నారు. మున్ముందు ఎండలు తీవ్రమైతే గోదావరి జలాలు మరింత ఇంకిపోయే ప్రమాదం ఉంటుందని; చర్ల, దుమ్ముగూడెం మండలాలకు మిషన్ భగీరథ నీటి పంపిణీకి ఇబ్బంది ఉండవచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పర్ణశాల, ఏప్రిల్ 9: చిన్నబండ్రేవు పంచాయతీలో పారిశుధ్య పనులను భద్రాచలం డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ బుధవారం పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణపై పంచాయతీ కార్యదర్శి మంగీలాల్‌కు సూచనలు చేశారు. పంచాయతీ రికార్డులను సక్ర మంగా నిర్వహించాలని ఆదేశించారు.

గోదావరి నదిలో దొంగలదోపు ఉత్సవం

పర్ణశాల, ఏప్రిల్ 9: శ్రీరామవనమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్వామి వారికి తిరువీధి సేవను, పవిత్ర గోదావరి నదిలో దొంగలదోపు ఉత్సవాన్ని అర్చకులు నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చ కులు కారంపూడి కిరణ్‌కుమారాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

జేవీఆర్‌వోసీ, సీహెచ్‌పీలను తనిఖీ చేసిన డైరెక్టర్

రామవరం, ఏప్రిల్ 9 : సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో ఉన్న జేవీఆర్ వోసీ, జేవీఆర్ సీహెచ్‌పీలను డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు బుధ వారం తనిఖీ చేశారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. దుమ్ముధూళిని రాకుండా ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట జీఎం సూర్యనారాయణ, జీఎం తిరుమలరావు, ఎసేవోటు డైరెక్టర్ కేవీ రామారావు, ఎస్‌వోటు జీఎం కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ సూర్యనారా యణ రాజు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Poshammala Nageswer Rao,** S/o.Chandraiah, 44 years, Business; H.No.5-1-pa0058, Palakoya thanda, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against his property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 10 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

ACC sheet roofed house with a plinth area of 308.33 Sq.feet and RCC roofed house with a plinth area of 298.05 bearing H.No. 5-1-pa0058 in the house site of an extent of 152.96 Sq.yards or 127.9 Sq.Meters situated with in Municipal limits at Palakoya thanda, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, SRO limits of Kothagudem bounded by: **EAST:** (39'.4") House of Badhavath Ramu, **WEST:** (39'.4") Municipal Road, **NORTH:** (35'-00") Municipal Road, **SOUTH:** (35'-00") House of Sk.Jani H.No.5-1-82/A/1

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:.08.04.2025

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 9 : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరా లిలా ఉన్నాయి... పాల్వంచ పట్టణ ఎస్సై రాఘవయ్య వాహన తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం సేవించి పట్టుబడ్డారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి వాహన తనిఖీ చేస్తుండగా నలుగురు పట్టుబడ్డారు. వీరందరికీ జరిమానా విధించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అకాల వర్షాలు.. ఆందోళనలో రైతులు

- ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొంటున్న అన్నదాతలు

అన్నపురెడ్డిపల్లి: నేల వాలిన వరి పంట

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 9 : గత రెండురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతన్నలకు అపార నష్టాన్ని తెచ్చిపెట్టాయి. కోత దశలో ఉన్న వరి పంట నేల వాలి పోయి పూర్తిగా దెబ్బతిన్నది. పక్వానికి వచ్చిన మామిడి కాయలు నేలరాలిపోయాయి. గాలివానకు చేతికొచ్చిన పంటలు నేలపాలుకావడంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బ తిన్న వరి, మామిడి పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. అన్నపు రెడ్డిపల్లి మండలంలో దెబ్బతిన్న పంటలను ఏవో అనూష, హెచ్‌వో సందీప్ పరిశీలించారు.

మండలంలో గాలివాన బీభత్సం

చండ్రుగొండ, ఏప్రిల్ 9 : మండలవ్యాప్తంగా గాలి వాన బీభత్సం సృష్టించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఈదురుగా లులతో వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు నేల పాలయ్యాయి. మొక్కజొన్న తోటలు నేలకొరిగాయి. మామిడికాయలు నేలరాలాయి. నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి న్యాయం చేయాలని రైతుసంఘం నాయకులు అధికారులను వేడుకొంటున్నారు.

విద్యుత్ లైనుల పునరుద్ధరణ పనులు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 : గత రెండురో జులుగా వర్షంతో కూడిన భారీ ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామాలు అంధకారంగా మారా యి. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు విరిగినప డిన స్తంభాలను వైర్లను తొలగించి వెంటనే మర మ్మతు పనులు చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకుంటు న్నారు. ఉట్లపల్లి, రామన్నగూడెం, అల్లిగూడెం, వినా యకపురం, మల్లాయిగూడెం, నారాయణపురం, తిరు మలకుంట, మామిళ్లవారిగూడెం, నారంవారిగూడెం గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో చెట్లకొమ్మలు విరిగి పడి 15 విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దమ్మపేట మండలంలో 45 విద్యుత్ స్తంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు విరిగిపడ్డాయి. విద్యుత్ డీఈఈ వెంకటరత్నం పర్యవే క్షణలో ఏఈలు, సబ్ ఇంజినీర్లు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, లైన్ మేన్‌లు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 9 : రానున్న రోజుల్లో వర్షసూచన ఉన్నందున వరి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారి శంభో శంకర్ సూచించారు. రెడ్డిగూడెం, పాండురంగాపురం, యానంబైలు, పునుకుల ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. వర్షానికి తడిసిన వరి, మొక్క జొన్న, మిర్చి పంటలను రైతులతో కలిసి పరిశీలిం చారు. మొక్కజొన్న, మిర్చి రైతులకు నష్టం వాటిల్లి నట్లు పేర్కొన్నారు.

తడిచిన ధాన్యం.. రైతుల దైన్యం

చర్ల/బూర్గంపహాడ్/దుమ్ముగూడెం ఏప్రిల్ 9: అకాల వర్షంతో పంట తడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈదురు గాలులకు యాసంగి వరి నేల వారింది. ఆది, సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షా నికి ధాన్యం తడిచింది. బూర్గంపహాడ్‌లో బుధవారం కూడా వర్షం కురిసింది. ఆరుగాలం కష్టం, పెట్టుబడి నీటిపాలు కావడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యంపై పట్టాలు కప్పి నప్పటికీ ఫలితం కనిపించలేదు. పంట కోతలు మొద లైనప్పుడే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే ఎప్పటికప్పుడు అమ్ముకునేవాళ్లమని, ఇలా నష్టపోయే వాళ్లం కాదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బూర్గంపాడు మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిచింది. ధాన్యంపై కప్పేందుకు యార్డు నిర్వాహకులు/అధికారులు పరదాలు ఇవ్వలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

చర్ల: నీట తడిచిన ధాన్యం

బూర్గంపాడు: వర్షానికి నేలవాలిన వరి పంట

దుమ్ముగూడెం: పరదాలపై నిలిచిన వర్షపు నీరు

ధరల పెంపుపై నిరసనలు

జూలూరుపాడు/బూర్గంపహాడ్/ఇల్లెందు, ఏప్రిల్, 9 : వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిర సిస్తూ జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం నిరస నలు, ధర్నాలు, దిష్టిబొమ్మ దహనాలు చేపట్టారు. జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రధాని దిష్టి బొమ్మ దహనం చేసిన అనంతరం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సామా న్యులపై భారం మోపడం సరికాదన్నారు. బూర్గంప హాడ్ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర సన తెలిపారు. ఇల్లెందులో సీపీఎం ఆధ్వర్యంలో నిర సన కార్యక్రమం చేపట్టారు.

గ్యాస్ ధర తగ్గించాలని ధర్నా

మణుగూరు టౌన్, ఏప్రిల్ 9: పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలన్న డిమాండుతో సీపీఐ నాయకులు బుధవారం తమ కార్యాలయం ఎదుట గ్యాస్ బండతో ధర్నా నిర్వహించారు. మున్న లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, గడ్డం వెంకటేశ్వర్లు, బాడిశ సతీష్, మంద కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

టేకులపల్లి, ఏప్రిల్ 9 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు నర్సింహారావు, వీరన్న, రమేష్, స్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, ఏప్రిల్ 9 : పెంచిన గ్యాస్ ధరల్ని వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకుడు ధరావత్ బాలు డిమాండ్ చేశారు. బుధవారం కర్సలబోడు గ్రామంలో ఖాళీ సిలిండర్‌తో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్తులు, మహిళలు నిరసన తెలిపారు. రైతులకు గిట్టు బాటు ధర లేక అల్లాడుతుంటే కనీసం కేంద్రం పట్టిం చుకోవడంలేదన్నారు. భాను, చిన్న, సేవ్య, సంగీత, రాము, బిలియా, భద్రమ్మ, లలిత, లక్ష్మి, విజయ, బుజ్జి, జ్యోతి పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

జూలూరుపాడు : గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ, మోదీ దిష్టిబొమ్మ దహనం

చండ్రుగొండలో నిరసన తెలుపుతున్న మహిళలు

సంక్షిప్తం

బాధితుడికి మెచ్చా పరామర్శ

కోటగిరి కృష్ణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు

దమ్మపేట, ఏప్రిల్ 9 : మండలంలోని పలు కుటుంబాలను అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధ వారం పరామర్శించారు. మందలపల్లిలో కోటగిరి కృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా ఇంటికెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, కొయ్యల అచ్యుతరావు, గాజుబోయిన ఏసు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

అశ్వాపురం, ఏప్రిల్ 9: సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధ వారం మండలంలోని ఆనందపురం గ్రామంలో ప్రారంభించారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చారు. తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీవో గంటా వరప్రసాద్, ఏపీవో సీతారామయ్య తదిత రులు పాల్గొన్నారు.

పోషణ పక్షోత్సవం

అశ్వాపురం, ఏప్రిల్ 9: మండలంలోని గొంది గూడెం, రామచంద్రాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ పక్షోత్సవాన్ని టీచర్లు, వైద్య సిబ్బంది నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధన లక్ష్మి, పోషణ్ అభియాన్ కో-ఆర్డినేటర్ శంకర్, టీచర్లు కరుణ, సక్కుబాయి, హేమలత, శారద, కల్యాణి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రావు, ఏఎన్ ఎంలు ప్రమీల, రాజ్యలక్ష్మి, రమణ పాల్గొన్నారు.

'చలో ఇల్లెందు' సభ ప్రచారం

గుండాల, ఏప్రిల్ 9: 'మా ఊళ్లో మా రాజ్యం' నినాదంతో ఆదివాసీ స్వయం పాలన డిమాండ్ సాధనకు 'చలో ఇల్లెందు' పేరిట తుడుందెబ్బ ఆధ్వ ర్యంలో ఈ నెల 17న ఇల్లెందులో సభ జరగనుంది. దీనిని జయప్రదం చేయాలంటూ మండలంలోని శెట్టుపల్లి, శెంబునిగూడెం గ్రామాల్లో నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించి, పోస్టర్ ఆవిష్కరిం చారు. కల్తి మల్లయ్య, ఇర్ప రాజేంద్రప్రసాద్, ఇర్ప కృష్ణ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

అశ్వాపురం, ఏప్రిల్ 9: ఎంపీడీవో కార్యాల యంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకర ణను, ప్రత్యేక కౌంటర్‌ను భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ బుధవారం పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయాన్నీ సందర్శించారు. తహసీల్దార్ స్వర్ణ లత, ఏపీవో సీతారామయ్య పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బూర్గంపహాడ్, ఏప్రిల్ 9: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఎస్సై రాజేష్ తెలి పిన వివరాలు... సారపాక కండక్టర్స్ కాలనీకి చెందిన బంగారు బ్రహ్మాచారి(60) కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. అశ్వాపురం మండలం ఎలకల గూడెం గ్రామానికి మంగళవారం ద్విచక్ర వాహ నంపై వెళ్లాడు. రాత్రయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్నిచోట్ల ఆరా తీసినప్పటికీ ఆచూకీ తెలియలేదు. గాంధీనగర్ కాలనీలో ఓ ఇంట్లో అతడు విగతుడిగా ఉన్నాడన్న సమాచా రంతో కుటుంబీకులు, పోలీసులు అక్కడకు చేరుకు న్నారు. మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ఆసుప త్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. బ్రహ్మా చారి కుమారుడు అశోక్‌కుమార్ ఫిర్యాదుతో అను మానాస్పద మృతిగా కేసు నమోదైంది. ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలు మృతి

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 9 : అనారోగ్యంతో వృద్ధు రాలు మృతిచెందిన ఘటన మండలంలో చోటుచే సుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల వివరాల ప్రకారం.. గుంపెన గ్రామానికి చెందిన బూరుగుపల్లి లక్ష్మి(65) కొంతకాలంగా మానసికంగా బాధపడుతున్నది. మంగళవారం కుటుంబ సభ్యులకు చెప్పకుండ ఇంటి నుంచి బయ టికి వెళ్లింది. రాజాపురం శివారులోని సీతారామ కాలువ కట్ట మీద బుధవారం విగతజీవిగా పడి ఉంది. పోలీసులు ఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు. మృతురాలి భర్త సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో దంపతులకి గాయాలు

జూలూరుపాడు, ఏప్రిల్ 9 : మండల పరిధిలోని కొమ్ముగూడెం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో దంపతులకు గాయాలయ్యాయి. కరివారి గూడెం గ్రామానికి చెందిన గుగులోత్ కోటియా-లక్ష్మి ద్విచక్రవాహనంపై కొత్తగూడెం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. కొమ్ముగూడెం సమీపంలోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఖమ్మం నుంచి కొత్త గూడెం వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి వీరి వాహ నాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్ద రికీ గాయాలుకావడంతో స్థానికులు కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. కారు అదుపు తప్పి ఆలయం ప్రహరీ గోడను ఢీకొట్టడంతో గోడ ధ్వస మైంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 9 : వెనుక నుంచి ద్విచ క్రవాహనం ఢీకొనడంతో వ్యక్తికి గాయాలైన ఘటనపై పాల్వంచరూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 5వ తేదీన మాలోతు భగవాన్‌సింగ్ పెద్దమ్మ గుడి నుంచి తన ద్విచక్రవాహనంపై జగన్నాథపురం లోని ఇంటికి వెళ్తున్నాడు. మన్నావన్ శ్రీను అనే వ్యక్తి బైక్‌పై వెనుక నుంచి భగవాన్‌సింగ్ వాహనాన్ని ఢీకొ ట్టాడు. దీంతో భగవాన్‌సింగ్‌కు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. పలుచోట్ల చికిత్స పొంది బుధ వారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై దాడి

– ఐదుగురిపై కేసు నమోదు

పాల్వంచరూరల్, ఏప్రిల్ 9 : యువకుడిపై దాడి చేసిన ఘటనలో పాల్వంచరూరల్ పోలీసులు ఐదు గురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎ స్)కి చెందిన జె.అనిల్ గత నెల 9వ తేదీన తన ఇంటి ముందు యూట్యూబ్ చూస్తూ వెకిలిచేష్టలు చేస్తున్నాడు. అతడి ఇంటిపక్కనే బంధువుల ఇండ్లు ఉన్నాయి. వారు అనిల్‌ను మందలించారు. ఈ విష యంలో అనిల్‌కు వారికి ఘర్షణ జరిగింది. దీంతో వారు అనిల్‌పై దాడిచేసి గాయపర్చారు. అనిల్ తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు జాన్సీ, లక్ష్మి, నరేంద్ర, అబ్రహం, అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటిచూపుని కాపాడుకోవాలి : డీఎస్పీ


కంటి పరీక్ష చేయించుకుంటున్న డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఏప్రిల్ 9 : కంటి చూపుని కాపాడు కుంటేనే నిత్యం జీవితంలో పనులు సజావుగా సాగుతా యని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్త గూడెం ఐఎంఏ హాల్‌లో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ముప్పారపు కరుణాకర్ అధ్యక్షతన శరత్ మాక్సీవిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి బుధవారం ఉచిత కంటిప రీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూటౌన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ శివప్ర సాద్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నర్సింహారావు పాల్గొన్నారు.

బచ్చువారిగూడెంలో పోషణ పక్షం

పోషణ గురించి వివరిస్తున్న అధికారులు

అశ్వారావు పేట రూరల్, ఏప్రిల్ 9 : మండల పరిధి లోని బచ్చువా రిగూడెం గ్రామ పంచా యతీలోని రేగళ్ళ గొత్తి కోయ గ్రామంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. పిల్లల పోషస్థితిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామ స్తులకు పోషణ గురించి ఐసీడీఎస్ సిబ్బంది వివరించారు. సూపర్‌వైజర్ సౌజన్య, వైద్యులు డాక్టర్ మధులిక, సిబ్బంది భాస్కరరావు, స్వరూప, విజయకుమారి పాల్గొన్నారు.

వన్యప్రాణుల వేటగాళ్లు అరెస్టు

రెండు నాటు తుపాకులు స్వాధీనం

అశ్వారావుపేట, ఏప్రిల్ 9 : అటవీప్రాంతంలో వన్య ప్రాణులను వేటాడేందుకు వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను అటవీ అధికారులు అదుపు లోకి తీసుకున్నారు. వారి నుంచి మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామానికి చెందిన కారం రవి, కామ మంగబాబు, వంజం నవీన్ అశ్వారావుపేట మండలం గుబ్బల మంగమ్మ తల్లి సమీపంలోని అటవీప్రాంతంలో వన్యప్రాణుల వేటకు బుధవారం వెళ్తుండగా మార్గమధ్యంలో అటవీ సిబ్బందికి ఎదు రుపడ్డారు. వారి వద్ద నాటు తుపాకులను గమనించి అదుపులోకి తీసు కున్నారు. వేటగాళ్లను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. రెండు నాటు తుపాకులు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజర్ మామిడిశెట్టి మురళి తెలిపారు. కార్యక్రమంలో అటవీ సిబ్బంది సంప త్‌కుమార్, నర్సింహారావు, నరేష్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

రామవర